వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 17 అక్టోబర్ 2024



రాష్ట్రమంత్రి వర్గ సమావేశంలో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

## లారీ బోల్తా

**యర్రగుంట్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని డాక్టర్ ఎంవిఆర్ ఆర్‌టిపిపి నుండి జువారి సిమెంట్ ఫ్యాక్టరీకి ఫ్లయాస్‌ను తరలిస్తున్న టిప్పర్ లారీ అదుపుతప్పి బోల్తా పడ్డ సంఘటన యర్రగుంట్ల శివారులోని సుంకులమ్మ దేవాలయం వద్ద జరిగింది. అధిక లోడు తీసుకెళ్తున్న ఈ టిప్పర్‌లు రోడ్డుపై వెళ్తుంటే మిగతా వాహణదారులు భయపడుతుంటారు. ఒక టిప్పర్‌లో దాదాపు 40టన్నుల బరువుతో ఫ్లయాస్ తీసుకెళ్తా ఉన్న రవాణా శాఖ అధికారులు అధిక లోడు వాహణాలను నియంత్రించే విధంగా కూడ చేయడం లేదు. ఈ అధిక లోడు వాహణాలను అరికట్టడంలో రవాణా అధికారులు, పోలీసులు వీటిపై దృష్టి చూపాలని స్థానికులు కోరుతున్నారు.



# ముంచెత్తిన వాన



### ఉమ్మడి కడప జిల్లాలో భారీ వర్షం... నేడు పొంచిఉన్న ప్రమాదం.... అప్రమత్తమైన జిల్లా అధికార యంత్రాంగం

**కడప, అక్టోబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:**

బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం అన్నమయ్య జిల్లాను ముంచెత్తింది. ప్రధానంగా రైల్వే కోడూరు, రాయచోటి, రాజంపేట, పీలేరు, మదనపల్లె నియోజకవర్గాల్లో భారీ వర్షాలు కురిసాయి. జిల్లాలోని 30మండలాల్లో 3సెంమిమీటర్ల నుంచి 14సెంటి మీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. రైల్వే కోడూరు పట్టణం జలమయం అయింది. ఇక్కడ శనివారం కేవలం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 14సెంటిమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. రైల్వేకోడూరు ప్రధాన రహదారి జలమయం అయింది. శెట్టిగుంట వద్ద వరదనీరు పోటెత్తింది. పుల్లంపేటలో మారెమ్మ గుడిలోకి వరద నీరు వచ్చి చేరింది. రైల్వేకోడూరులో సహాయక చర్యలను సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి పరిశీలించారు. రాజంపేటలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఇకపోతే కడప జిల్లాలో భారీ వర్షాలతో కడప శివారులోని ఆది నిమ్మాయిపల్లె ఆనకట్ట వద్ద 22వేల క్యూసెక్కుల వరదనీరు పోటెత్తింది. ఈ నీటిని పెన్నా నదికి మళ్లించారు. కుందూ నదిలో కూడ 14వేల క్యూసెక్కుల వరద ప్రవాహం కనిపించింది. గండికోట జలాశయానికి 6వేల క్యూసెక్కుల వరదనీరు చేరినట్లు జిల్లా జలవనరుల శాఖ ఎస్ఈ శ్రీనివాసులు వార్తకు తెలిపారు. 6వేల క్యూసెక్కుల నీటిని అలాగే మైలవరం డ్యాంకు విడుదల చేసినట్లు తెలిపారు. మరోవైపు గాలేరు నగరి ప్రధాన కాలువ పనులు రాజంపేట, పుల్లంపేట మండలాల్లో నిలిచిపోవడంతో కింది వైపున ఉన్న చెక్ డ్యాంకు నిండే పరిస్థితి లేకుండా పోయింది. ఫలితంగా వర్షం నీరు వృధా అయింది. వీరపునాయుని పల్లె మండలంలో బుసిరెడ్డి గారి పల్లె వద్ద బ్రిడ్జి కొట్టుకుపోవడంతో పరిసర సమీప గ్రామాల ప్రజలకు రాకపోకలు స్థంబించాయి. వేంపల్లెకు చేరాలంటే 20కిలోమీటర్లు చుట్టూ చుట్టి రామిరెడ్డిపల్లె మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి కడప జిల్లాలో రైల్వే కోడూరులో 14సెంటి మీటర్లు, పుల్లంపేట 10సెం.మీ, ఓబులవారి పల్లె 8.7సెం.మీ, చిట్వేలి 7.5సెం.మీ, నందలూరు 6సెం.మీ, వీరబల్లె, రాయచోటి 5.7 సెం.మీ, గాలివీడు, సుండుపల్లె మండలాల్లో 4.5సెం.మీటర్ల వర్షపాతం నమోదైంది. కడప జిల్లాలో పోరుమామిళ్ల 90.4సెంటి మీటర్లు, కాశినాయన 65.8, కలసపాడు 56.8, పెద్దముడియం 51.6, దువ్వూరు 49.6, ఒంటిమిట్ట 49.8, బి.మఠం 48.6, బి.కోడూరు 44.2, కమళాపురం 40.8, కడప 43.6, చింతకొమ్మదిన్నె 45.8, పెండ్లిమర్రి 41.8మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అన్ని మండలాల్లో ఒక మోస్తారు వర్షం కురిసింది. నెల్లూరుకు 300కి.మీటర్ల దూరంలో వాయుగుండం తీరం దాటే ప్రమాదం ఉండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ హెచ్చరించారు. మధ్యాహ్నం తరువాత జిల్లాలోని 30మండలాల్లో చినుకులు మాత్రమే పడ్డాయి. కేవలం గాలివీడులో మాత్రమే 8మి.మీ వర్షపాతం నమోదైంది.









## పంచాయతీల అభివృద్ధికే పల్లెపండగ వారోత్సవాలు : ఎమ్మెల్యే

**పెండ్లిమర్రి, అక్టోబరు 16, ప్రభాతవార్త:**



మండలంలోని చెర్లోపల్లె గ్రామ పంచాయతీలోని భైరవగుట్ట నందు పల్లె పండగ పంచాయతీ వవారోత్సవాలలో భాగంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పనుల వర్కర్లతో మాట్లాడుతూ మీరు చేసే పనులు, గోకులం షెడ్లు తదితర వాటికి నిధులు వచ్చాయని గత ప్రభుత్వంలో వేరే పనులకు వాడుకున్నారని తెలిపారు. తెదేపా ప్రభుత్వంలో అలాంటివి జరగకుండా ఉపాధి హామీ నిధులు, రైతులకు అందాల్సిన నిధులు అందజేయడం జరుగుతుందన్నారు. మండలం మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పరిశుభ్రత తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగటి గంగిరెడ్డి, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, తహసీల్దార్ అనురాధ, ఉపాధి హామీ ఏపీడీ, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల లేఅవుట్లను పరిశీలించిన మండల అధికారులు

**కలికిరి, అక్టోబరు 16, ప్రభాతవార్త:**



మర్రికుంటపల్లె పంచాయతీలో పల్లెపండగ, పంచాయతీ వారోత్సవాలలో భాగంగా మర్రికుంటపల్లె పంచాయతీలోని ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి లేఅవుట్లను ఎంపీడీవో భానుమతిరావు, ఏపీవో సుజాత, పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఏఈ అబీద్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్ల నిర్మానాలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, టెక్నికల్ అసిస్టెంట్లు బొజ్జమ్మ, పంచాయతీ కార్యదర్శి నవాజుల్లా, జనీఫారాణి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరపి లేని వర్షం - రైతుల ఆందోళన

**దువ్వూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వలన దువ్వూరు మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. వర్షపాతం నమోదు తక్కువైనా ఎడతెరపి లేకుండా పడటంతో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా కేపీ ఉల్లి సాగు చేసిన రైతులు ఈ వర్షాలకు పంటలు దెబ్బతింటాయని భావిస్తున్నారు. అలాగే జొన్న, మొక్కజొన్న పంటలు వేసి కొద్ది రోజులు అయినందున పంట ఎర్రగా మారే అవకాశం ఉందని రైతులు తెలిపారు. గత రెండు రోజులుగా వాయుగుండ ప్రభావంతో కురిసిన వర్షాల వల్ల కొన్ని పంటలకు నష్టం కాగా, మరికొన్న పంటలకు ప్రయోజనకరంగా ఉంది.

## నగరంలో వర్షపు నీరు నిలువ లేకుండా చేస్తాం

**కడప కార్పొరేషన్, అక్టోబరు 16, ప్రభాతవార్త:**

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కడప నగరవాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు మురికి కాలువలలో పూడికలు తొలగిస్తున్నామని రోడ్లపైన వర్షపు నీరు నిల్వ ఉండకుండా సక్రమంగా ప్రవహించేలా చర్యలు చేపడుతున్నట్లు కడప నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.రాకేష్ చంద్రం అన్నారు. బుధవారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా ఆయన పలు ప్రాంతాలను పరిశీలించారు. కడప కోర్టు వద్ద నుంచి ఆర్టీసీ సర్కిల్ వరకు ఉన్న నీటిని కూడా వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని శానిటేషన్, ఇంజినీరింగ్ విభాగాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్‌లు ధనలక్ష్మి, నారాయణస్వామి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు వేణుగోపాల్, అసిస్టెంట్ ఇంజినీర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## పాలన మెచ్చే పార్టీలోకి చేరికలు

**- పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి**

**పులివెందుల, అక్టోబరు 16, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం పాలన మెచ్చే నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సీపీ నుండి టీడీపీలోకి చేరికలు రోజురోజుకు పెరుగుతున్నాయని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ తూగుట్ల మధుసూధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం పట్టణానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు నుండి సారెడ్డి గంగాధర్‌రెడ్డి, సారెడ్డి పార్థసారధిరెడ్డి, భూమిరెడ్డి పురుషోత్తంరెడ్డి, పోచంరెడ్డి రఘునాథరెడ్డి, తిప్పిరిపాటి రమేష్, షేక్ బాషా, జగదీశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణ, రమేష్, తదితరులు బీటెక్ రవి ఆధ్వర్యంలో పార్టీలో చేరగా, వారికి టీడీపీ కండువాలు కప్పి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా నుండి టీడీపీలోకి వలసలు పెరుగుతున్నాయన్నారు. అవి వచ్చే సాధారణ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీని ఎదుర్కొని తెదేపా జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తుండడంతో టీడీపీలో చేరేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన సారెడ్డి గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం ముందుందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో నాయకులు, కార్యకర్తలను జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించారన్నారు. చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని, ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. దీపావళికి దీపం పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథరెడ్డి, పార్థసారధిరెడ్డి, సిద్ధారెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి, అమర్, టైగర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎల్లమ్మరాజు చెరువు వృథా నీటికి అడ్డుకట్ట

**- మరమ్మతులు చేపట్టిన అధికారులు**

**- వార్త కథనానికి స్పందన**

**చిట్వేలి, అక్టోబరు 16, ప్రభాతవార్త:**

చేపల వేటకై ఎల్లమరాజు చెరువు నీటిని వృథాగా బయటకు పంపుతున్నారన్న వార్త కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం అన్నమయ్య డ్యాం ఏఈ కరీముల్లా పర్యవేక్షించి మరమ్మతులు చేయించారు. అధికారి మాట్లాడుతూ తూము దగ్గర అమర్చిన గేర్ బాక్స్ స్ర్కూలు పగలగొట్టి గేట్ వాల్ కిందికి దిగకుండా చెక్కను అమర్చి నీటిని బయటకు పంపడం, యంత్రాలతో కాలువలు ఏర్పరచి చెరువు నీటిని బయటకు వెళ్లేందుకు ఏర్పాటు చేశారన్నారు. కాగా స్థానిక రైతులు మాట్లాడుతూ 14 గ్రామాలకు ప్రజలకు సాగు, తాగునీరుకు ఆధారమైన ఈ చెరువు నీటిని చేపల వేటకై కృథాగా బయటకు పంపడం అత్యంత దురాగతమన్నారు. అధికారుల అనుమతులు లేకుండా ఇట్టి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల ప్రజలు ప్రభాతవార్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఎడతెరిపి లేని వర్షానికి నేలకొరిగిన వరిపంట

**- బురుజుపల్లెలో పడిపోయిన మూడు కరెంట్ స్తంభాలు**





**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మద్దిరేవుల గ్రామం సోమలవాండ్లపల్లెలోని తోట వెంకట శివమ్మ అనే మహిళా రైతు వేసిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. ఈ సంవత్సరం వర్షాభావం తక్కువగా ఉండడంతో బోరులో వస్తున్న నీరు తగ్గడంతో అర్థ ఎకరారలో వెంకట శివమ్మ వరి పంటను సాగు చేసింది. అయితే మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వరి పంట పూర్తిగా నేలకొరగడంతో కన్నీరు మున్నీరైయింది. ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆమె కోరారు.

**బురుజుపల్లెలో పడిపోయిన మూడు కరెంట్ స్తంభాలు**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పందిళ్లపల్లె పంచాయతీ బురుజుపల్లె గ్రామంలో పిడతల వెంకట సుబ్బమ్మ పొలంలో బుధవారం వ్యవసాయ బోరుకు సంబంధించిన మూడు కరెంట్ స్తంభాలు పూర్తిగా నేలకొరిగి కింద పడిపోయాయి. అయితే వెంటనే స్పందించి విద్యుత్‌శాఖ ఏఈ హరినాథ్ తమ సిబ్బందికి విషయం చెప్పి విద్యుత్ సప్లై నిలిపివేయడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. త్వరలోనే విరిగిన కరెంట్ స్తంభాలను మరమ్మతులు నిర్వహిస్తామని విద్యుత్ ఏఈ హరినాథ్ తెలిపారు.

## మండలంలో పల్లె పండగ కార్యక్రమం విజయవంతం

**కలికిరి, అక్టోబరు 16, ప్రభాతవార్త:**



మండలంలోని మనోళ్లపల్లె, మేడికుర్తి, అద్దెవారిపల్లె పంచాయతీలలో బుధవారం జరిగిన పల్లె పండగ వారోత్సవాల కార్యక్రమం ఎంపీడీవో భానుమతిరావు పర్యవేక్షణలో విజయవంతమైంది. పంచాయతీలలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం మహాత్మ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేయడం జరిగింది. దీంతో బుధవారం పల్లెపండగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించి సిమెంటు రోడ్ల నిర్మాణానికి స్థానిక ప్రజా ప్రతినిధులతో పూజా కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మేడికుర్తి పంచాయతీ సర్పంచ్ నాగవేణి, టి.సంద్రవారిపల్లె సర్పంచ్ జావీద, మేడికుర్తి మాజీ ఎంపీటీసీ జనార్ధన్‌గౌడ్, తెదేపా నాయకులు సురేష్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు సతీష్‌కుమార్‌రెడ్డి, ఏపీవో సుజాత, పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఏఈ అబీద్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు బొజ్జమ్మ, రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 4 ఎర్రచందనం దుంగలు స్వాధీనం - ఒకరు అరెస్ట్

**రామాపురం, అక్టోబరు 16, ప్రభాతవార్త:**

కడప రాయచోటి రోడ్డులో మేదరపల్లె చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా ఇన్నోవా కారులో 4 ఎర్రచందనం దుంగలు అక్రమంగా తరలిస్తూ ఉండగా వాహనంతో సహా దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్‌రెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు డీఎస్పీ కృష్ణమోహన్ లక్కిరెడ్డిపల్లె సీఐ కొండారెడ్డి పర్యవేక్షణలో ముందస్తు సమాచారం మేరకు బుధవారం మేదరపల్లె చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీలలో పట్టుబడ్డ నిందితుడు షేక్ జిలానీబాషాను దుంగలను స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.



## భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి**

**ఓబులవారిపల్లె, అక్టోబరు 16, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు, ఓబులవారిపలె, పుల్లంపేట, పెనగలూరు మండలాలలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా నియోజకవర్గంలో ప్రజలు పిల్లలు వాగులు, వంకలు వద్దకు ప్రమాదపు నీటి గుంతల వద్దకు వర్షాలకు తడవకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సూచించారు.

## అటవీశాఖ వారి సేవలు అనిర్వచనీయం

**పీలేరు, అక్టోబరు 16 ప్రభాతవార్తః**

అటవీశాఖ వారి సేవలు అనిర్వచనీయమని పీలేరు మేజరు పంచాయతీ సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. గత రెండు రోజులుగా పట్టణంలోని సమీపప్రాంతంలో పంట పొలాలపై దాడులు చేస్తూ ఏనుగుల గుంపు విరుచుకుపడింది. ఓ పక్క వర్షంతో ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తున్న సమయంలో మరోవైపు భయంకరమైన పరిస్తితుల్లో ఏనుగుల గుంపు జనవాసాలవైపు రావడం చూసి ప్రజలు వణికిపోతున్నారు. ఈనేపథ్యంలో బుధవారం సర్పంచి హబీబ్‌బాషా వార్డు సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడుతూప్రాణాలను సైతం తెగించి జోరు వర్షంలో కూడా తమ విధులను అంకిత భావంతో నిర్వర్తిస్తూ ఏనుగుల బారి నుంచి ప్రజలను చైతన్య పరుస్తూ రేయి , పగలు తేడా లేకుండా ప్రజలప్రాణాలకు, ఆస్తులకు రక్షణగా పోలీసు, రెవెన్యూ, విద్యుత్‌శాఖలను సమన్వయం చేసుకుని అటవీశాఖ అధికారులు సిబ్బంది విధులు నిర్వహించారన్నారు. జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసే క్రమంలో సైతం తమదైన ప్రత్యేకతను చాటుకుని పనిచేశారన్నారు. ఈసందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారంటూ వార్డు సభ్యులతో కలిసి సర్పంచి హబీబ్‌బాషా వారికి కతజ్ఞతలు తెలిపారు.

## జేఎన్‌టీయూలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు

**పీలేరు, అక్టోబరు 16 ప్రభాతవార్తః**




నియోజకవర్గంలోని కలికిరి జేఎన్‌టీయూ కళాశాల నందు బుధవారం ప్రపంచ ఆహార దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ కె.త్యాగరాజన్, ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎన్.విజయలక్ష్మి తదితర విభాగాధిపతులు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ ఫుడ్ టెక్నాలజీ విద్యార్థులకు చివరి సంవత్సరం డిగ్రీ పట్టాతో పాటు వివిధ నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు సలహాలు సూచనలు అందించి విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆహార అలవాట్లు, ఆహారం వధా గురించి వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి ఈ సంవత్సరం ప్రపంచ ఆహార దినోత్సవ నేపథ్యం వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. తదితర విభాగాధిపతులు ప్రపంచ ఆహార దినోత్సవం గురించి ప్రసంగించారు. అనంతరం ద్వితీయ ఫుడ్‌టెక్నోవ మ్యాగ్జిన్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఫుడ్ టెక్నాలజీ విభాగం వారు వివిధ ఈవెంట్లను నిర్వహించారు. పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ఫోటోగ్రఫీ, రీల్స్ కంటెస్టు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ,విభాగాధిపతులు, విద్యార్థులతో కలిసి కార్యక్రమం విజయవంతం చేశారు.

## ఈ పంట నమోదుపై గ్రామసభ ఏర్పాటు

**- అగ్రికల్చరల్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు**

**సిద్దవటం, అక్టోబరు 16, ప్రభాతవార్త:**



బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధిలోని సిద్దవటం మండలం టక్కోలి రైతు సేవా కేంద్రంలో 2024 సీజన్‌కు సంబంధించి ఈ పంట నమోదుపై తనిఖీ నిమిత్తం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ గ్రామసభలో ఏమైనా సందేహాలుంటే ఫిర్యాదు ఇవ్వాలని ఆయన రైతులకు తెలిపారు. పంట సాగు లేకున్నా ఇతర వివరాలు తపఉ్పగా నమోదు చేసినా స్థానిక రైతు సేవా కేంద్రంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రైతు సేవా సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి సీజన్‌లో పండించే పంటలకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోతకు సిద్ధంగా ఉన్న వరి దెబ్బతినే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండి వర్షం నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు కార్యదర్శి నాగమునిరెడ్డి, అగ్రికల్చర్ ఏవో రమేష్‌రెడ్డి, రైతు సేవ కేంద్ర వ్యవసాయ సహాయకులూకుల వంశీ, శివ, ఫణీంద్ర, నిమ్మకాయల మునిరెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సింగరయ్య, చిన్నక్క, పల్లవి, ఐసీఆర్పీలు సుమలత, పద్మావతి, వరలక్ష్మి, ఉప్పు లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## కడప జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కంట్రోల్ రూం ఏర్పాటు

**సిద్దవటం, అక్టోబరు 16, ప్రభాతవార్త:**



తుపాను ప్రభావం వల్ల కడప జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల కేంద్రమైన సిద్దవటం తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని మండల తహసీల్దారు మురాద్‌షావలీ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం తహసీల్దారు కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడుతూ తుపాను ప్రభావం వల్ల కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాలతో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి మూడు బృందాలుగా ఏర్పాటు చేశామని పెన్నానది పరివాహ ప్రాంతాల్లో ఉన్న పల్లె ప్రాంతాల్లో ఉన్న పల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని మండల పరిధిలో ఏదైనా విపత్తు జరిగితే సిద్దవటం జిల్లా పరిషత్ హైస్కూల్లో వారికి ప్రత్యేక షెల్టర్ ఏర్పాటు చేశామని పల్లె ప్రాంతాల్లో మా సిబ్బందిని అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. విద్యుత్తు స్తంభాల వద్దకు వెళ్లవద్దని అలాగే ఈ వర్షానికి పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉందని కావునా ఎవరూ చెట్ల కిందకు వెళ్లకూడదని ఆయన తెలిపారు.

## మౌలిక సదుపాయాలకల్పనే ప్రభుత్వ ధ్యేయం

**- టీడీపీ యువ నాయకులు దారపునేని రాజానాయుడు**

**సిద్దవటం, అక్టోబరు 15, ప్రభాతవార్త:**



పల్లె పండగ వారోత్సవాలు కార్యక్రమంలో జంగాలపల్లె గ్రామంలో తెదేపా రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు దారపునేని రాజానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి కృషితో, ఏపీ రాష్ట్రాన్ని అభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు పల్నె ఆంతాలు అభివృద్ధి చెందే విధంగా ఒక రూపకల్పనగా రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒక విజన్ గల నాయకత్వం కలిగిన పరిపాలనలో ముందుకెళ్తున్నారని గ్రామీణ పట్టణ అభివృద్ధికి వారు చేస్తున్న పల్లె పండగ వారోత్సవాలే నిదర్శనమన్నారు. ఉపాధి హామీ నిధులతో భాగంగా జంగాలపల్లి గ్రామ పంచాయతీలో ముసలి ఓబుల్‌రెడ్డి అనే రైతుకు బర్రెల రేకుల షెడ్డు నిర్మాణానికి రూ.2.30లక్షలు నిధులు సమకూర్చడం, సుబ్బమ్మ అనే మహిళా రైతుకు పాడి పశువుల రైతుల రేకుల షెడ్డుకు రూ.1.85 లక్షలు సమకూర్చడం ఇవన్నీ కూడా రైతుల కుటుంబాలకు ఎంతో లాభదాయకంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం షాపును ప్రారంభించిన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు అతికారి కృష్ణ

**సిద్దవటం, అక్టోబరు 15, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం భాకరాపేట గాంధీనగర్ వద్ద బుధవారం శ్రీకృష్ణ వైన్‌షాపును రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు అతికారి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం అధిక రేట్లు పెంచి నిరుపేద కుటుంబాలను రోడ్డున పడేశారని ఆయన అన్నారు. రాష్ట్రంలో మద్యం పాలసీ పేదవాడికి భారం కాకుండా ధరలు తగ్గించే విధంగా రాష్ట్రంలో కొత్త పాలసీని తీసుకొచ్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు సీనియర్ తెదేపా నాయకుడు పుత్తా రామచంద్రయ్య, శ్రీరామ్, బాలచంద్ర, శ్రీకాంత్, సుధా, మురళీ, అవ్వారు రవిశంకర్, జింకా నాగమణి, పుత్తా శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మద్యం షాపు ప్రారంభం

**చాపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన చాపాడులోని నక్కలదిన్నె రోడ్డులో బుధవారం నూతన మద్యం దుకాణాన్ని రాజువారి పేట గ్రామానికి చెందిన వెన్నపూప విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నూతన మద్యం పాలసీ విధానంతో షాపుల నిర్వహణను ప్రభుత్వం లాటరీ పద్ధతి ద్వారా నిర్వహించడం జరిగింది. ఇందులో చాపాడు మండలానికి రెండు దుకాణాలకు అనుమతి లభించగా ఇందులో ఒకటి రాజు వారి పేట గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డికి దక్కింది. ఈ సంధర్భంగా మద్యం ప్రియులకు ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యాన్ని సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## వైసీపీ అయిదేళ్లలో చేయలేని పనులు వంద రోజుల్లోనే టిడిపి చేసింది-గన్నే

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

అయిదేళ్లలో జగన్ హయాంలో వైసీపీ చేయలేని ఎన్నో పనులు కేవలం వంద రోజుల్లోనే టిడిపి చేసి చూపించిందని ఇది ఓర్వలేక ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి, రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిలు విమర్శలు చేయడం సిగ్గు చేటని టిడిపి మండల గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బనర్సయ్య నాయుడు ధ్వజమెత్తారు. ఎంపీ, ఎమ్మెల్యేలు వందల ఎకరాల భూములు కబ్జా చేసిన విశయం మరిచిపోయారా అని ప్రశ్నించారు. సంపూర్ణ మధ్యపాణ నిషేధం చేస్తామని ప్రకటించి వేల కోట్లు దోచుకున్న జగన్ దందా మరిచి చంద్రబాబుపై మద్యంపై దృష్టి పెట్టారని మాట్లాడటం శోచనీయం అన్నారు. ఈ సమావేశంలో వరదయ్య గారి పల్లె సర్పంచ్ కామినేని హరి, ఎస్‌కే కరీం, మహేష్, సతీష్, సుబ్రమణ్యం, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల దృష్ట్యా ఉద్యాన పంట రైతులు అప్రమత్తంగా ఉండాలి

**చిట్వేలి, అక్టోబరు 16, ప్రభాతవార్త:**



అల్పపీడన ప్రభావంతో అదిక వర్షాల దృష్ట్యా ఉద్యాన పంట రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల ఉద్యాన శాఖాధికారిని ఆసియా, వ్యవసాయాధికారి సందీప్‌లు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బి.కొత్తపల్లి గ్రామంలో సాగులో ఉన్న పసుపు పంటను పరిశీలించారు. చేపట్టవలసిన చర్యలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు సూచించారు. అధికారులు మాట్లాడుతూ నిల్వ ఉన్న మురుగు ఎనీరుతో వేరు కుళ్లిపోవడం, పోషకాల లభ్యత తగ్గిపోయి చెట్లు బలహీనంగా పెరుగుతాయన్నారు. సత్వరమే నిలిచిన నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు.

## దోచుకో.. దాచుకో నినాదంగా సాగిన వైసీపీ పాలన

**- పారదర్శకమైన పాలనే కూటమి ప్రభుత్వం లక్ష్యం**

**- మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్రష కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా**

**రాయచోటి, అక్టోబరు 16, ప్రభాతవార్త:**



దోచుకో.. దాచుకో.. అనే విధంగా గడిచిన ఐదేళ్లలో వైసీపీ పాలన సాగిందని, కకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారదర్శకమైన పాలన ప్రజలకు అందిస్తోందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్‌బాషా అన్నారు. బుధవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగించి ఇసుక మట్టి మద్యం, గంజాయి మాఫియాలు నడిపి రాష్ట్రాన్ని అల్లకల్లోం చేయడమే కాకుండా ప్రజలకు రక్షణ లేకుండా చేశారని ఆరోపించారు. మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసిన వైసీపీ ఫేక్ టీంలు ప్రజా రంజకమైన పాలన అందిస్తున్న సీఎం చంద్రబాబుపై బురద జల్లే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ ఆధీనంలోనే మద్యం దుకాణాలు తెరిచి కల్తీ మద్యాన్ని విపరీతంగా సరఫరా చేసి వైసీపీ బ్రాండ్లను మద్యం షాపుల్లో విక్రయించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారని ఆరోపించారు. సీఎం కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను తెప్పించడంతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంలో కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వైసీపీ నేతలు అనవసరమైన ఆరోపణలు మానుకొని ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సహకరించాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో లక్కిరెడ్డిపల్లె మండల నాయకుడు మదన్, జయరాంరెడ్డి, మురళీ, నందకిశోర్, శివారెడ్డి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## తుపాను కారణంగా కొన్ని సర్వీసులు రద్దు

**- అన్నమయ్య జిల్లా ఏపీఎస్‌ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రాము**





**రాయచోటి, అక్టోబరు 16, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లాలో తుపాను కారణంగా అక్కడక్కడ కొన్ని ఆర్టీసీ బస్సు సర్వీసులు రద్దు చేయడం జరిగిందని ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రాము తెలిపారు. రాయచోటిలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాయచోటి పరిసర ప్రాంతాల్లో వేంపల్లె, గండికోట మరికొన్ని ప్రాంతాల్లో రోడ్లు సక్రమంగా లేకపోవడం వలన కల్వర్టు పనులు జరుగుతుండడం వలన ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నందున కొన్ని సర్వీసులను ఆ ప్రాంతాలలో రద్దు చేయడం జరిగిందన్నారు. పూర్తి స్థాయిలో రద్దు చేయకకుండా కొన్ని సర్వీసులు నిలిపివేసి మరొకొన్ని సర్వీసులను తిప్పడం జరిగిందన్నారు. చాలా మంది తుపాను వలన వారి వారి గమ్యాన్ని చేరుకునేందుకు బస్సు సర్వీసులు లేకపోవడమే కాకకుండా తక్కువ సర్వీసులు ఉండడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రయాణికులు కూడా వాపోయారు.

## వర్షాకాలంలో వంటింట్లో !



**ఈ సీజన్‌లో నిత్యావసర వస్తువులు, కాయగూరలు, పండ్లు, ఆకుకూరలు, మిగిలిన ఆహార పదార్థాలను సరైన పద్ధతిలో నిల్వ చేయాల్సి ఉంటుంది. లేదంటే త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంది.**

అత్యవసరానికి ఉపయోగపడేలా కట్ చేసి ఫ్రిజ్‌లో భద్రపరిచే క్యారెట్, బీన్స్, అలాగే ఒలిచిన బఠాణీ, మొక్కజొన్న గింజలను పొడి డబ్బాల్లో నింపాలి. తడి లేదా చెమ్మను పీల్చే సిలికా జెల్ ప్యాకెట్స్ మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. వీటిని ఈ డబ్బాల్లో ఉంచితే చాలు.కట్ చేసిన కూరగాయల నుంచి వచ్చే తేమను ఈ ప్యాకెట్స్ పీల్చుకోవడంతో పాడవకుండా ఉంటాయి. అలాగే కూరగాయలను ముందుగా తడి లేకుండా పొడి వస్త్రంతో తుడిచి గాలికి ఆరనివ్వాలి. ఆ తర్వాత పొడిగా ఉండే ప్లాస్టిక్ కవర్లలో నింపి లోపల కాస్తంత చోటు ఉండేలా వదులు చేసి అందులో టిష్యూ ఉంచాలి. కవర్‌ను గాలి చొరబడకుండా ముడి వేయాలి. వీటని ఫ్రిజ్‌లో ఉంచితే చాలు. కాయగూరల నుంచి వచ్చే తేమను టిష్యూ పీల్చుకుంటుంది. దీంతో వారం రోజులపాటు కవర్లలో ఉన్నవి తాజాగా ఉంటాయి. అలాగే ఆకుకూరలను పేపర్‌టవల్‌లో చుట్టి, ఆ తర్వాత పొడి ప్లాస్టిక్ కవర్లలో ఉంచి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచితే చాలు. వారం రోజులైనా పాడవకుండా ఉంటాయి. అంతేకాదు,ఓ డబ్బాలో అడుగున టిష్యూ పరిచి కరివేపాకు లేదా కొత్తిమీర నిపాలి. తిరిగి పైన మరో పేపర్‌టవల్ కప్పి డబ్బా మూత పెట్టాలి. భద్రపరిస్తే రెండు వారలకు పైగా తాజాగా ఉంటాయి.

**ఆహార పదార్థాలు..** అన్నం మిగిలిన కూరలు తదితర ఆహార పదార్థాలనుఫ్రిజ్‌లో భద్రపరచాలనుకుంటే ముందుగా చల్లార్చి ఆ తర్వాతే నిల్వ ఉంచాలి. అలా కాకుండా వేడివేడి పదార్థాలను ఉంచితే వాటి నుంచి వచ్చిన ఆవిరి అందులోనే ఉండి ఆహారాన్ని పాడయ్యేలా చేస్తుంది. అలాగే ఫ్రై చేసిన ఆహారపదార్థాలు ఈ సీజన్‌లో త్వరగా మెత్తబడతాయి. అలా కాకుండా ఉండాలంటే అడుగున పేపర్‌టవల్ పీల్చుకొని ఆహారపదార్థాన్ని మెత్తబడనివ్వకుండా, క్రిస్పీగా ఉంచుతుంది. అలాగే పప్పుదినుసులు నింపే డబ్బాల్లో ఒక ఎడుమిర్చి లేదా బిరియానీ ఆకు వేసి మూత పెడితే మంచిది. వాతావరణంలోని తేమకు పురుగుపట్టదు. వంటింటి దిమ్మ, కబోర్డుల వద్ద పరిశుభ్రత పాటించాలి. కడిగిన గిన్నెలను అరనిచ్చి పొడి వస్త్రంతో తుడిచిన తర్వాతే అలమరలలో సర్దుకోవాలి. లేదంటే ఆ చెమ్మకు బొద్దింకలు లేదా చిన్నచిన్న పురుగులు చేరతాయి. వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్ తప్పనిసరి. అప్పుడే వంటగది పొడిగా పొడిగా ఉండి, బ్యాక్టీరియాలకు నివాసం కానివ్వదు.

## పెరుగు మిగిలితే..



**కూరల్లాగే పెరుగు మిగిలిపోయినా మరుసటి రోజు తినడానికి కొంతమంది ఇష్టపడరు. అలాంటప్పుడు దాన్ని బయటపడేయడం కాకుండా.. వంటింట్లో కొన్ని వంటకాలు, ఇతర పనుల కోసం వాడుకోవచ్చంటున్నారు నిపుణులు. తద్వారా వాటి రుచి పెరగడంతో పాటు ఆరోగ్యాన్నీ సొంతం చేసుకోవచ్చంటున్నారు. అదెలాగో తెలుసుకుందాం..**

◆ మిగిలిపోయిన పెరుగును అలాగే తినడానికి ఇష్టపడని వారు దాన్ని పండ్ల రసాలు, స్మూతీస్ తయారీలోనూ వాడచ్చు. ఈ క్రమంలో స్మూతీస్ చేసే క్రమంలోనే బ్లెండర్‌లో పండ్లు, తేనె, కొన్ని ఐస్‌ముక్కలతో పాటు కొద్దిగా పెరుగు వేసి.. బ్లెండ్ చేస్తే దాన్ని రుచి పెరుగుతుంది.

◆ మాంసాహారం వండే ముందు వాటిని మ్యారినేట్ చేయడం మనకు తెలిసిందే. అయితే ఈ క్రమంలో పెరుగును కూడా కలిపితే.. మాంసం ముక్కలు మరింత మృదువుగా మారి త్వరగా ఉడుకుతాయి. అలాగే కూర రుచి కూడా పెరుగుతుంది.

◆ సలాడ్ గార్నిష్/డ్రెస్సింగ్ కోసం కొత్తిమీర/పుదీనాన వంటి ఆకులు, నిమ్మరసం, వెల్లుల్లి ముక్కలు, ఆలివ్ నూనె.. వంటివి వాడుతుంటాం. అయితే క్రీమీగా చిలికిన పెరుగును వాటి పైనుంచి సన్ననటి తీగలాగా పోస్తే.. సలాడ్ నోరూరిస్తుంది. తింటుంటే మధ్యమధ్యలో పుల్లపుల్లగా నోటికి తగులుతుంటుంది. ◆. చిప్స్, క్రాకర్స్, కాల్చిన కాయగూర ముక్కలు, ఫ్రెంచ్ ఫ్రైస్.. వంటి వాటిని వివిధ రకాల పదార్థాలతో తయారుచేసిన డిప్పింగ్ సాస్‌లో ముంచుకొని తింటుంటాం. అయితే ఈడిప్స్ తయారీలో కొద్దిగా పెరుగును ఉపయోగిస్తే.. వాటి రుచి, చిక్కదనం పెరుగుతుంది.



◆. అంతేకాదు.. పెరుగుతోనూ రుచకరమైన డిప్ తయారుచేసుకోవచ్చు. పెరుగును ఒక క్లాత్‌లో వేసి అందులోని నీటిని తీసేయాలి. ఇప్పుడు దీన్ని బాగా చిలికితే క్రీమీగా తయారవుతుంది. ఇందులో మీ రుచికి తగినట్లుగా చిల్లీ ఫ్లేక్స్, మిరియాల పొడి కలుపుకోవచ్చు. కావాలంటే సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, స్వీట్‌కార్న్.. వంటివి జత చేసుకుంటే మరింత రుచిగా ఉంటుంది.

◆. మిగిలిపోయిన పెరుగుతో రైతా, మజ్జిగ చారు వంటివి తయారుచేసుకోవచ్చు. అలాగే ఈ పెరుగుకు నీళ్లు, చక్కెర, రోజ్‌వాటర్.. వంటి పదార్థాల్ని కలుపుకొని రుచికరమైన లస్సీ కూడా తయారుచేసుకోవచ్చు.



◆. కేక్స్, మఫిన్స్, ప్యాన్‌కేక్స్.. వంటి బేకింగ్ వంటకాల్లో పెరుగు లేదంటే దాన్నే కాస్త చిలికి క్రీమీగా మారాక ఉపయోగించచ్చు. దీనివల్ల బేక్ చేశాక అవి మరింత మృదువుగా వస్తాయి. వాటి రుచీ ఇనుమడిస్తుంది.

◆ క్రీమీగా చిలికిన పెరుగును చిక్కీలు, గ్రానోలా బార్స్‌పై తీగలా గార్నిష్ చేసి తీసుకుంటే.. తియ్యతియ్యగా, పుల్లపుల్లగా రుచి భలే ఉంటుంది. ఆరోగ్యానికి ఆరోగ్యం కూడా. ◆. మిగిలిపోయిన పెరుగు, పండ్ల ముక్కలు,కాస్త తేనె.. ఈ మూడింటినీ పాప్సికల్ మౌల్డ్స్‌లో వేసి కొన్ని గంటల పాటు డీప్ ఫ్రిజ్‌లో పెట్టేయండి. తద్వారా ఐస్‌క్రీమ్ తయారవుతుంది. ఇది రుచిగా ఉండడమే కాదు. ఆరోగ్యానికీ మంచిది. పిల్లలకిస్తే యమ్మీగా లాగించేస్తారు. 10. కొన్ని రకాల మసాలా వంటకాల్లో పెరుగు ఉపయోగించడం తెలిసిందే! అయితే దీంతో పాటు టీస్పూన్ వెనిగర్, కాస్త నిమ్మరసం కూడా కలిపితే..కూరకు అదనపు రుచిని జోడించచ్చు. □

## వారిపై చెడు ప్రభావం పడేలా..



**ఏం తల్లో ఏమో! పిల్లలను సరిగా పట్టించుకోదు.. సమయానికి వండి పెట్టదు.. అంత చిన్న వాళ్లపై దెబ్బ ఎలా వేయాలనిపిస్తుందో.. పక్కవాళ్లు తమ చిన్నారులతో ప్రవర్తించే తీరుపై ఇలా ఎప్పుడోకప్పుడు ఇంట్లో మాట్లాడు కుంటూనే ఉంటాం కదా? మన పెంపకం తో పోలిస్తే ఆ పిల్లలకు ఏదో అన్యాయం జరిగి పోతోందని భావిస్తాం కానీ.. అది మనవాళ్లపై చెడు ప్రభావం పడేలా చేస్తుందని తెలుసా?**

తమ పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా పెరగాలనే ఏ తల్లి అయినా కోరుకునేది. ఎంత ఓపికగా ఉందామనుకున్నా కొన్నిసార్లు శరీరం సహకరించకపోవడం, కుటుంబ పరిస్థితులు వగైరా సహనాన్ని కోల్పోయేలా చేస్తాయి. దాంతో ఓ దెబ్బ వేస్తారు. పోనీ.. ఆఫీసులోనో, బయటికి వెళ్లినప్పుడో ఆలస్యమవుతుంది. దీంతో కాస్త ఆలస్యంగా వండి పెట్టారు. ఇవన్నీ తప్పా ఒప్పా అన్నది పక్కన పెడితే. వీటి గురించి పదే పదే మాట్లాడితే ఆ దుష్ప్రభావం పడేది మీ పిల్లల మీదే చిన్నారులకు అమ్మానాన్నలే తొలి మార్గదర్శకులు. చాలా విషయాలు మిమ్మల్ని చూసే నేర్చుకుంటారు. మీరిలా వాళ్ల తీరు బాలేదు అని అసహనాన్ని చూపిస్తున్నాం అనుకుంటున్నారు కానీ. పిల్లలకీ ఆ అసహనాన్ని తెలియకుండానే అలవాటు చేస్తున్నారు. దీంతో వాళ్లు అన్నకున్నది ఏది జరగకపోయినా దాన్నే ఇంట్లోనూ ప్రదర్శిస్తుంటారు. ఆ ఇంటి పరిస్థితులు మనకు తెలియదు.. అయినా జడ్జ్ చేసేసైతం. అంటే అవతలివాళ్లవైపు నుంచి ఆలోచించాల్సిన అవసరం లేదన్నది నేర్పిస్తున్నట్లేగా?

పైగా వాళ్లఇక ఏది ఇవ్వకపోయినా మంచి అమ్మానాన్నలేనా అని ఆలోచిస్తారట. ఇతరుల తల్లిదండ్రులు అన్నీ అమరుస్తుంటే వాళ్లే సరైన అమ్మానాన్నలు అనీ భావిస్తారట. అంతేకాదు, చిన్న చిన్న విషయాలకే నెగెటివ్‌గా ఆలోచించడం నేర్చుకుంటారనీ చెబుతున్నారు నిపుణులు. కాబట్టి, పిల్లల ముందు అలా ఇతర తల్లిదండ్రుల గురించి నిందిస్తూ మాట్లాడొద్దు. ఇంకా వీలుంటే వాళ్ల లేనప్పుడో,ఆరోగ్యం బాలేనప్పుడో వీలైనంత సాయం చేయండి. ఇతరులతో మంచిగా మెలగడం, సాయం చేయడం వంటివి నేర్పినవారవుతారు. □

## అరచేతులు మృదువుగా..

**ఉదయం టిఫిన్లు,** మధ్యాహ్నం భోజనం, రాత్రికి మళ్లీ ఏ చపాతీలో, పుల్కాలో చేసుకుంటాం. ఇదంతా ఒక ఎత్తయితే వంట అయిన తర్వాత పాత్రలు శుభ్రం చేసుకోవడమైతే పెద్ద ప్రవాసమే. గిన్నెలో డిష్‌వాష్ లిక్విడ్ పోసుకుని దాంట్లో స్పాంజి ముంచి పాత్రలను గట్టిగా రుద్దితే గానీ మురికిపోదు. ఈ పనులన్నీ ఎంత జాగ్రత్తగా చేసినా.. లిక్విడ్ అంటుకుని కొన్నాళ్లకు మెత్తగా ఉండే అరచేతులు కాస్తా గరుగ్గా మారిపోతాయి.కొందరికైతే అలర్జీలూ వచ్చేస్తాయి. ఈ బాధలన్నీ లేకుండా ఉండాలంటే ఇలాంటి బ్రష్ మన దగ్గర ఉంటే చాలా సౌకర్యంగా ఉంటుంది. పాత్రలను శుభ్రంచేసే లిక్విడ్‌ను దీంట్లోనే పోసుకుని పైన పట్టుకుని పాత్రలను రుద్దుకుంటే సరిపోతుంది. పైగా జారిపోకుండా పట్టుకోవడానికి ఇది అనువుగానూ ఉంటుంది.



## తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి




**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తులు ఎక్కువ నికర ఆదాయం దిశగా రైతులు కషాయ ఎరువులు ఉండాలని వ్యవసాశాఖ సహాయ సంచాలకులు జయరాణి, ఏఓ రమేష్‌బాబులు పేర్కొన్నారు. బుధవారం అనంతపురం గ్రామంలోని పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయం, సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని అందుబాటులో ఉండే అంశాలు రైతులకు తెలియజేశారు. తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ వికారాబాద్ ఉండేలా రైతులు రసాయన ఎరువులు వాడకం దాని వల్ల కలిగే నష్టాలను తెలియపరిచారు. కషాయ ఎరువులను వాడి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని సాధించేలా అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం కషాయం అని ప్రాముఖ్యత గురించి రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ కేరోలిన్, అనుష, గ్రామ వ్యవసాయ సహాయకులు, పవన్‌కుమార్, సాయికుమారి యాదవ్, నాగరాజు, ఆదిమూలం రెడ్డిశేఖర్, రైతులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత్ వైన్స్ దుకాణాన్ని తొలగించాలి

### విధ్యార్థి యువజన ప్రజా సంఘాల డిమాండ్



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పట్టణం వద్ద బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఉన్న భారత్ వైన్స్ దుకాణాన్ని ఏర్పాటుచేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే అక్కడి నుండి తొలగించాలని విధ్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ అధికారులను వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత గౌరవానికి భంగం కలగకుండా భారత్ వైన్స్ దుకాణాన్ని వెంటనే తొలగించాలన్నారు. గతంలో ప్రభుత్వ వైన్స్ దుకాణాలు ఏర్పాటు చేశారని ప్రజాసంఘాల డిమాండ్‌తో అక్కడి నుంచి తొలగించారని గుర్తు చేశారు. ఎందుకంటే ఈ ప్రాంతంలో గ్రామాల నుండి ప్రయాణీకులు విధ్యార్థులు, విధ్యార్థినిలు ఎక్కువగా జనసంచారం ఉంటుందని ఇక్కడ బ్రాందీ షాప్ ఏర్పాటుచేయడం పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే ప్రమాదం ఉందని అన్నారు. తక్షణమే అధికారులు చొరవ తీసుకొని భారత్ వైన్స్ దుకానాన్ని ఏర్పాటుచేయకుండా అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ములపాకు ప్రతాప్‌రెడ్డి, పుల్లయ్య, కత్తి ఓబులేసు, దాసులు పాల్గొన్నారు.

## పల్లె సీమల అభివృద్ధే పల్లె పండుగ లక్ష్యం



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
పల్లె సీమల అభివృద్ధే పల్లె పండుగ వారోత్సవాల లక్ష్యం అని తాళ్లమాపురం గ్రామ పంచాయతీ టిడిపి నాయకులు తెలిపారు. బుధవారం మండలంలోని తాళ్లమాపురం గ్రామంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 10లక్షల రూపాయల అంచనా వ్యయంతో గ్రామంలోని బాషా కూల్ డ్రింక్ షాప్ వద్ద నుండి నాగుల సుబ్బమ్మ ఇంటి వరకు నూతన సీసీ రోడ్డు నిర్మించుటకు సర్పంచ్ మాచిరెడ్డి కొండారెడ్డి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తోందని, గ్రామాల్లో ప్రజల మౌళిక వసతుల కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడమే జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలకే 4500కోట్ల రూపాయల నిధులతో 30వేల పనులకు శ్రీకారం చుట్టిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సుక్రటరీ ఎం.ఈశ్వరమ్మ, పంచాయతీ రాజ్ డీఈ లక్ష్మినారాయణ రెడ్డి, ఎండీఓ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ మాచిరెడ్డి కొండారెడ్డి, ఎం.మల్లికార్జున రావు, సిగినేని కొండారెడ్డి, మంచి శివకుమార్, దండు శ్రీనివాసులు, పిట్టా రాజేష్, భాస్కర్ రెడ్డి, కే.రఘురాం రెడ్డితో పాటు పలువురు టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వర్షంతో పంటలు దెబ్బతింటాయని రైతుల్లో దిగులు

**మైదుకూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడడంతో ఆదివారం సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో మైదుకూరు ప్రాంతాలంలోని రైతుల్లో పంటలు ఏమైపోతాయో అని ఆవేదన చెందుతున్నారు. మైదుకూరు, వనిపెంట, జీవిసత్రం, ఏరియాలోని అధిక శాతంలో పసుపు, అరటి, బొప్పాయి, ఉల్లి, ఆకుకూరలు, పండ్ల తోటలు, ఇతరత్రా పంటలకు వర్షాలతో అధిక నీరు నిలబడి పంటల దెబ్బతింటాయేమో అని అరటిలో కోతకొచ్చిన గొలలు ఉండడంతో అధిక బరువుతో కింద పడిపోతున్నాయని రైతులు దిగులు చెందుతున్నారు. అంతేకాకుండా ఇంకా బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతుండడం వల్ల ఇలాగే కొనసాగితే ఇంకా అధిక నష్టం జరిగే అవకాశం రైతులకే ఉంటుంది. ఈ ప్రాంతంలోని రైతులకు వ్యవసాయ అధికారులు గ్రామాలలో పంటలకు పలు సూచనలు తగు జాగ్రత్తల పై అవగాహన కల్పిస్తే రైతులకు నష్టం కొంతమేర అయినా తగ్గించుకోవచ్చని ప్రజలు,రైతులు అభిప్రాయపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ బంగాళాఖాతంలో వాయుగుండం చెన్నైకి 360,నెల్లూరుకి 450 కిలోమీటర్ల దూరంలో కొనసాగుతూ గురువారం తెల్లవారుజామున చెన్నైకి దగ్గరగా పుదుచ్చేరి-నెల్లూరు మధ్య తీరం దాటే అవకాశం ఉండడంతో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## గంట గంటకు తుఫాన్‌పై జిల్లా అధికారులకు నివేదికలు

**మదనపల్లె, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరికలు జారీ చేయడం కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేశారని మండల తహశీల్దార్ ధనాంజనేయులు తెలిపారు. గత మూడు రోజులుగా నిమ్మనపల్లె మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఎలాంటి నష్టాలు సంభవించనప్పటికి రెడ్డివారిపల్లెలో రెండు విద్యుత్ స్థంభాలు విరిగినట్లు తెలిపారు. వెంటనే విద్యుత్ అధికారులు స్థంభాలను నూతనంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందు జాగ్రత్త చర్యగా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రాత్రిపూట రెవెన్యూ అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉన్నారన్నారు.

## చెరువుకట్టలను పరిశీలించిన సబ్‌కలెక్టర్

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



చెరువుకట్టలను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

**మదనపల్లె, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**
తుఫాన్ వర్షాల కారణంగా చెరువులు దెబ్బతినకుండా జలవనరుల శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ తెలిపారు. బుధవారం నియోజకవర్గంలోని నిమ్మనపల్లె, రూరల్ మండలంలోని ప్రధానమైన చెరువు కట్టలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులు పాటు అధికంగా వర్షాలు ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించడంతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు అందుబాటులో ఉండి తుఫాన్ వర్షాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు, ముంపు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. మంగళవారం మదనపల్లెలో కురిసిన వర్షపాతం మదనపల్లె 42.8మిమీ, నిమ్మనపల్లెలో 55.2, కురబలకోటలో 55.4, బి.కొత్తకోటలో 36.0, తంబళ్లపల్లెల 38.8, పిటిఎంలో 31.2, ములకలచెరువులో 27.8, పెద్దమండ్యంలో 31.0, వాల్మీకిపురంలో 52.4, కలికిరిలో 53.4, రామసముద్రంలో 26.0మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. గురువారం కూడా అత్యధికంగా వర్షాలు ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించిందన్నారు. దీంతో విద్యాలయాలకు సెలవు ప్రకటించిందన్నారు.

## జడివానతో ఇబ్బంది పడ్డ పట్టణ ప్రజలు

**మదనపల్లె, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**
తుఫాన్ వర్షం వల్ల గత రెండు రోజులుగా పట్టణంలో జడివాన కురుస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రభుత్వం కళాశాలలు, పాఠశాలలకు సెలవు ప్రకటించడం కూడా జరిగింది. అయితే నిత్యవసరాల కోసం వచ్చే ప్రజలు వర్షం వల్ల అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఇంకా 48గంటల పాటు తుఫాన్ వర్షం ఉంటుందంటూ వాతావరణశాఖ హెచ్చరించడంతో ప్రజలు అప్రమత్తం అవుతున్నారు. సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు సైతం చెరువుకట్టలను పరిశీలించి ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ముంపు ప్రాంతాలను పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. జడివాన వల్ల వృద్ధులు, పిల్లలు అనేక ఇబ్బందులకు గురయ్యారు.

## ప్రజాసేవ తమ కర్తవ్యం



**మదనపల్లె, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**
ప్రజాసేవే తమ కర్తవ్యమని, ప్రజలకు ఎల్లవేలలా అందుబాటులో ఉంటూ తమ సేవలు గ్రామీణులకు అందిస్తానని తమకు కేటాయించిన నిమ్మనపల్లె మండలంలోని తవళం గ్రామ పంచాయితీలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన గౌతమి అన్నారు. తాను గ్రామ సచివాలయ సిబ్బంది సాయంతో అధికార, ప్రతిపక్ష నాయకులతో చర్చించి అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

## సన్న జీవాలకు నట్టలని నివారణ మందులు తప్పని సరిగా వేయించాలి



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
సన్న జీవాలు మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు తప్పకుండా వేయించాలని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి గుణశేఖర్ పిళ్లై పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మద్దిరేవుల వంకగడ్డ రాచపల్లెలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. అనంతరం గొర్రెలు, మేకలు పెంపకందారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16 నుంచి 30వ తేదీ వరకు అన్ని గ్రామాలలో పశువైద్యశిబిరాలు ఏర్పాటు చేసి సన్న జీవాలకు నట్టల నివారణ మందులు వేయించుకోవాలన్నారు. నట్టల నివారణ మందు వలన జీవాలు బరువు పెరిగి నాణ్యమైన మాంసాన్ని ఇస్తాయని ఆయన అన్నారు. తుఫాను వల్ల వర్షాలు కురుస్తున్నందున సన్న జీవాలను స్థిరమైన, పాకలో మిట్ట ప్రాంతంలో ఉంచాలన్నారు. పశువులను విద్యుత్ స్తంభాలకు కట్టి చలికి బయట ఉంచకూడదన్నారు. వర్షాకాలంలో మేకలకు, గొర్రెలకు గాలికుంటు వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, జీవాలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సన్న జీవాలకు కాళ్లకు వేడి నీటితో కడగాలన్నారు. కాళ్లలో పురుగులు పడకుండా జాగ్రత్తలు తీసుకొని పశువైద్యాధికారిని కలవాలన్నారు. పశువైద్యశాలలో ఉచితంగా మందులు పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఉపసంచాలకులు డాక్టర్ మాలకొండయ్య, లక్కిరెడ్డిపల్లె ఏడి సుధీర్, పశువైద్యాధికారి మహేష్, పశు సంవర్ధక సహాయకులు శాంతిరాజ్, రాధిక, ఓబులయ్య, పాడి రైతులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని దంపతులకు తీవ్రగాయాలు

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**



కారు ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న ఘటనలో దంపతులు తీవ్రంగా గాయపడినట్లు మదనపల్లె వన్‌టౌన్ సిఐ చాంద్‌బాషా తెలిపారు. మండలంలోని కోళ్ళబైలు గ్రామం, జగన్‌కాలనీకి చెందిన దంపతులు వెంకటరమణ(40), మేనక(35) ద్విచక్రవాహనాంలో పట్టణంలోకి వచ్చి, తిరిగి జగన్‌కాలనీనకి బైక్‌లో బయలుదేరారు. అమ్మచెరువుమిట్ట గంగమ్మగుడి వద్దదకు రాగానే ఓ కారు వేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రగా గాయపడ్డ ఇద్దరిని 108 వాహనాలు అందుబాటులో లేకపోవడంతో ఆటోలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి చికిత్సల అనంతరం మేనక పరిస్థితి విషమంగా ఉందని తిరుపతికి రెఫర్ చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## పల్లెల్లో వసతుల కల్పనకే పల్లెపండుగ

**పులివెందుల రూరల్, అక్టోబరు 16, ప్రభాతవార్త ః**
పల్లెల్లో వసతుల కల్పనకే ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమం నిర్వహిస్తోందని పులివెందుల ఎంపీడీవో రామాంజనేయులురెడ్డి అన్నారు. పులివెందుల మండలంలోని ఇ.కొత్తపల్లె గ్రామంలో బుధవారం పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్వాడీ కేంద్రం భవనానికి రూ.3లక్షలు, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.3లక్షలు నిధులు మంజూరు కావడంతో వాటికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా అధికారులు పాల్గొన్నారు.



## యువకునిపై దాడికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**



మదనపల్లెలోని మల్లికార్జున సర్కిల్‌లో మంగళవారం రాత్రి యువకునిపై పలువురు దాడికి పాల్పడ్డ ఘటనపై పోలీసులు స్పందించారు. మూకుమ్మడిగా దాడి చేసిన పలువురనిపై కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి వన్‌టౌన్ ఎస్ఐ అన్సర్‌బాషా తెలిపిన వివరాల మేరకు మదనపల్లె రూరల్ మండలం చీకలుబైలు గ్రామం, బార్లపల్లెకు చెందిన జగదీష్, రెడ్డిబాషాలు స్నేహితులు వీరి వద్ద నాలుగునెలల క్రితం చంద్రకాలనీకి చెందిన దేవా, సురేష్‌లు బుల్లెట్ బైక్‌ను బార్లపల్లె జగదీష్, రెడ్డిబాషాల వద్ద కొదవ పెట్టిరు. ఆ బండిని విడిపించుకు వెళ్ళాలని జగదీష్, రెడ్డిబాషాలు కలిసి దేవ, సురేష్‌లను ఒత్తిడి తెచ్చారు. ఈ వ్యవహారం చివరకు తాలూకా పోలీస్‌స్టేషన్‌వరకు వెళ్ళింది. మంగళవారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో పంచాయితీ తెగకపోవడంతో స్థానిక మల్లికార్జున సర్కిల్ వద్దకు చేరుకొన్నారు. అక్కడ మాటా మాటా పెరిగి జగదీష్, రెడ్డిబాషాలపై చంద్రాకాలనీకి చెందిన దేవా, సురేష్, భాస్కర్, వెంకీ మరి కొంతమంది కలసి మూకుమ్మడిగా దాడిచేసి రెడ్డిబాషాను చితకబాదారు. పోలీసులు రావడంతో దాడికి పాల్పడిన నిందితులు పరారయ్యారు. వన్‌టౌన్ సిఐ చాంద్‌బాషా, ఎస్ఐ అన్సర్‌బాషా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## మంచి భవిష్యత్తు కోసం సరైన ఆహారం అవసరం




**పులివెందుల రూరల్, అక్టోబరు 16, ప్రభాతవార్త ః**
మెరుగైన జీవితం, మంచి భవిష్యత్తు కోసం సరైన ఆహారం తీసుకోవాలని పులివెందుల ఆహారవిజ్ఞానశాస్త్ర, సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.మాధవ అన్నారు. కళాశాలలో ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు ముగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ ఎం.హరిత, వ్యవసాయ, ఉద్యాన కళాశాలల అసోసియేట్ డీన్‌లు డాక్టర్ జి.కిషోర్‌బాబు, డాక్టర్ ఆర్.నాగరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు అంతా ఫుడ్ ప్రాసెసింగ్‌దే అన్నారు. పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించేందుకు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో వృథా అరికట్టేందుకు ఫుడ్ టెక్నాలజిస్టుల పాత్ర కీలకం అన్నారు. ఆహార కల్తీని ఎలా గుర్తించవచ్చునో విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారంతోనే మంచి ఆరోగ్యం




**వేంపల్లె, అక్టోబరు 16, ప్రభాతవార్త ః**
సమతుల్య ఆహారం తీసుకోవడంతోనే మంచి ఆరోగ్యం కలుగుతుందని ఎన్ఎస్ఎస్ యూనిట్14 అధికారి డాక్టర్ బి.తిరుపతిరెడ్డి అన్నారు. ఆర్జీయూకేటీ ఆర్.కె.వ్యాలీ క్యాంపస్‌లో బుధవారం ప్రపంచ ఆహార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహారం తీసుకోవడంలో పాటించాల్సిన మెళకువల గురించి విద్యార్థులకు ఆయన వివరించారు. నేటి పాశ్చాత్య సంస్కృతి పోకడల వలన ఎక్కువ మంది జింక్ ఫుడ్‌కు అలవాటు పడుతున్నారన్నారు. వాటివల్ల మానవులు అనారోగ్యం పాలవుతున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ప్రోగ్రాం అధికారి విశ్వనాథరెడ్డి, మెంటారు కె.మధుసూధన, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటరు దీప్తి పాల్గొన్నారు.

## విరామం లఘుచిత్ర నిర్మాణం



**పీలేరు, అక్టోబరు 16ప్రభాతవార్తః**
పీలేరులో విరామం లఘుచిత్రం నిర్మాణం ప్రారంభమైంది. శిబ్బాల అరుణ సమర్పణలో విజయ్ క్రియేషన్స్ పీఎల్ఆర్ బ్యానరుపై "విరామం" లఘుచిత్రం ముహూర్తం బుధవారం పీలేరు మండలంలోని యర్రగుంటపల్లెలోని శ్రీఆంజినేయస్వామి ఆలయంలో కిషోర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా దర్శకులు సురేష్, నిర్మాత ఎస్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ట్రాయాంగిల్ లవ్ స్టోరీ బ్యాక్‌డ్రాప్‌లో స్నేహం, ప్రేమ, నమ్మకం కథాంశంలో చిత్ర నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. యూత్ ఫుల్ స్టోరీతో నిర్మిస్తున్న ఈ చిత్రం ముఖ్య తారాగణంలో కథానాయకుడిగా అభి, కథానాయికిగా సనా, ఇతర ముఖ్య పాత్రల్లో ఎన్టీఆర్ లెజెండరీ అవార్డు గ్రహీత ఖాదర్‌బాష, షైన్ బాబ్జాన్, తరిగొండ రాధాకష్ణ, సురేష్, విజయ్‌కుమార్, కష్ణ, సుహేల్, మధు, చంద్ర, అను,మన్సూర్, బేబీ, ఆరాధ్య నటిస్తున్న ఈచిత్రానికి డీపీఓలుగా మన్సూర్, సుహేల్ వ్యవహరిస్తున్నారు. ఈలఘుచిత్రం నిర్మాణం పీలేరు, యర్రగుంటపల్లె, బండకిందపల్లెలో జరిగే రెండు షెడ్యూల్స్‌లో పూర్తి చేయనున్నట్లు దర్శక నిర్మాతలు తెలియజేశారు.

## పంచాయతీ ఈఓను సత్కరించి వినతిపత్రం అందజేత

**పీలేరు, అక్టోబరు 16 ప్రభాతవార్తః**



మండలంలోని మాలమహానాడు యూత్ ప్రెసిడెంట్ జెట్టి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ ఇన్‌చార్జి కార్యనిర్వహణ అధికారిగా ఉన్న వై.గురుమోహన్ పూర్తి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను దుశ్శాలువతో సత్కరించి పంచాయతీ అభివద్ధిలో వారికి మాలమహానాడు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మాలమహానాడురాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్‌కుమార్ మాట్లాడుతూ పీలేరు పట్టణం దిన దినాభివద్ధి చెందుతున్న నేపథ్యంలో పాత బస్టాండ్ సమీపంలో అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నందున కార్యాలయాలకు వచ్చే మహిళలకు మరుగుదొడ్లు లేకపోవడంతో వారికి అది ఆత్మగౌరవ సమస్యగా మారినందున గతంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు నిర్వహించి జిల్లా మండల స్థాయి అధికారులకు అప్పటి గ్రామ పంచాయతీ ఈఓకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించడం జరిగింది ఇప్పటి వరకు ఏఅధికారి చర్యలు తీసుకోలేదు. కావున ఇకనైనా దీనిపై దష్టి సారించిసకాలంలో స్పందిస్తూ ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరగా పంచాయతీ ఈఓ స్పందిస్తూ ప్రజా మరుగుదొడ్లనిర్మాణంపై ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో తుమ్మల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**రాజంపేట,అక్టోబర్ 16,ప్రభాతవవార్త :**



రైల్వేకోడూరు మండలం మాదవరంపోడు సమీపంలో ఈ నెల 2న కడప చెన్నై రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంకేపల్లినరసింహరాజు (49), చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు రైల్వేకోడూరు పోలీసులు బుధవారం తెలిపారు. మృతుడి శవాన్ని బుదవారం కోడూరు ప్రభుత్వాసుపత్రిలో శవ పరీక్ష నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వెలిగల్లు జలాశయాన్ని పరిశీలించిన తహసీల్దార్



**గాలివీడు, అక్టోబర్ 16(ప్రభాతవార్త):**
మండలంలోని వెలిగల్లు జలాశయాన్ని బుధవారం తహసీల్దార్ భాగ్యలత పరిశీలించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షాలతో వరద ప్రభావం దృష్ట్యా ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట సామర్థ్యం ప్రస్తుతం నీటిమట్టం వివరాలను ప్రాజెక్ట అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట అధికారులు వివరణ ఇస్తూ వెలిగల్లు జలాశయం సామర్థ్యం 4.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం 2.369 టీఎంసీల నీటిమట్టానికి చేరుకుందన్నారు. వర్షం కారణంగా ఎగువ ప్రాంతం నుండి ఇన్‌ఫ్లో 245 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, అవుట్‌ఫ్లో 22 క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అల్పపీడనం కారణంగా కుషావతి, వెలిగల్లు ప్రాజెక్టులతో పాటు చెరువులు, కుంటలు వరద ముంపు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిగల్లు ప్రాజెక్ట డీఈ, ఆర్ఐ బాలాజీ పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు సాగు భూములు పంపిణీ చేయాలి



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
మండలంలోని అర్హులైన పేదలందరికీ సాగు భూములు ఇవ్వాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. అనంతరం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేష్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూములు వాగులు, వంకలు, గుట్టల సైతం భూ కబ్జాదారులు గత ప్రభుత్వంలో అసైన్‌మెంట్ కమిటీ జరగకుండానే ఒక్కొక్కరి పేరు ఐదు ఎకరాలు, 10 ఎకరాలు పట్టాలు పొందారు. కానీ మండలంలో అన్ని రకాలుగా అర్హత ఉన్న నిరుపేదలకు మాత్రం గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏడు విడతల భూ పంపిణీలో అరకొరగా భూములు పంపిణీ చేసి అవి కూడా దళిత బడుగు బలహీన వర్గాలకు ఏమాత్రం సాగుకు ఉపయోగపడని భూములు ఇచ్చారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కూడా నిరుపేదలకు మాత్రం జానెడు జాగా కానీ సెంటు భూమి కూడా పంపిణీ చేయలేదు. కనీసం కూటమి ప్రభుత్వమైన కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి వారి పట్టాలు రద్దు చేసి అర్హులైన నిరుపేదలందరికీ ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు సాగుభూమి పంపిణీ చేయాలని, లేని పక్షంలో భారతకమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు కె. ఓబులేష్, జి.రెడ్డి చరణ్, ఎం. నరేష్, జి. సురేష్, మహిళా కార్యకర్తలు జి.భాగ్యమ్మ, ఎం. లక్ష్మీదేవి, నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామంలో ప్రజలకు మౌళిక వసతులు కల్పించే బాధ్యత ధ్యేయంగా పని చేస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా మండలంలోని దిన్నెపాడు, అనంతపురం, చింతకుంట, ఈడిగపల్లె గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజుల పాటు పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ వంటి మౌళిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4500 కోట్లతో 30వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు. ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటిని సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకు పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి మౌళిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్‌రెడ్డి కొబ్బరి కాయ కొట్టి సిమెంట్ రోడ్లు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మండల నాయకుడు యనమల మదన్‌మోహన్, రాజంపేట డాక్టర్ సెల్ కార్యదర్శి డాక్టర్ షఫీనాయక్, కావలి ఆంజినేయులు, పొట్టి బాబు, కొమ్మనపల్లె శివ, రామకృష్ణ, హరికృష్ణ, చలపతి, పంచాయతీరాజ్ శాఖ ఏఇ సుబ్రమణ్యం, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కుపై అవగాహన

**యర్రగుంట్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
2005 సమాచార హక్కు చట్టంపై బుధవారం నిడ్జి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అక్టోబర్ 12, 2005 సంవత్సరంలో భారతదేశం అంతట అమలులోకి వచ్చిందని, సమాచార హక్కు కొరకు ధరఖాస్తు చేసిన వ్యక్తికి కోరిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో పూర్తి సమాచారము అందజేసి రషీదు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎడతెరిపిలేని కుండపోత వర్షం - ఉరవళ్లతో ప్రవహించిన వాగులు, వంకలు

నీట మునిగిన వేల ఎకరాల పంటలు - గ్రామాలను చుట్టుముట్టిన వర్షపునీరు ... వంకలను తలపించిన వీధులు - సుడిగాలి పర్యటన చేసిన సబ్ కలెక్టర్






**రాజంపేట,అక్టోబర్ 16,ప్రభాతవార్త :**
గత 3రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కుండపోత వర్షం కురుస్తోంది. దీంతో వాగులు, వంకలు పరవళ్ల తొక్కుతూ ప్రవహిస్తున్నాయి. సుమారు వేల ఎకరాల పంటలు నీట మునిగిపోయాయి. గ్రామీణ ప్రాంతాలలోని కొన్ని ప్రాంతాలను వర్షపు నీరు చుట్టుముట్టింది. ఊర్లలోని వీధులన్నీ జలమయమై వంకలను తలపిస్తున్నాయి. ఆయా పంయాయితీలలోని మండలాల్లోని అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి వీధుల్లోని నీటిని ప్రక్కకు మరలిస్తున్నారు. రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోం నైదియూ దేవి ఉదయం నుంచి వర్షంలోనే రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజల స్థితిగతులను తెలుసుకుంటూ వారిని అప్రమత్తం చేసింది. ఉదయం రాజంపేట లోని నీరు చేరిన సుద్దగుంటలల్లో ఆమె పర్యటించి ఆ ప్రాంత ప్రజలకు మనోధైర్యాన్ని నింపారు. అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అంకమ్మ నగర్, చిట్వేల్ రోడ్డు, చెట్టుగుంట వంటి వర్షం ఎక్కువగా పడుతున్న ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని అధికారులకు ఆదేశాలిచ్చారు. అన్నమయ్య జిల్లాలోని 30 మండలాల్లో అత్యధికంగా పెనగలూరులో 81.2 మిల్లీమీటర్లు, కోడూరులో 79.0, నందలూరులో 71.6, చిట్వేల్‌లో 70.8 పుల్లంపేటలో 70.2 సంబేపల్లెలో 59.2 ఓబులవారిపల్లెలో 58.4 నిమ్మనపల్లెలో 55.2, కురబలకోటలో 54.4, రాయచోటిలో 53.8, కలికిరిలో 53.7, వాయల్పాడులో 52.4, రాజంపేటలో 51.2, రామసముద్రంలో 26.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇప్పటివరకు జిల్లాలోని గాలివీడు, పుల్లంపేట, మొలకల చెరువు, పెద్దముడియంలో అధిక వర్షపాతం నమోదు కాగా ఓబులవారిపల్లె, చిట్వేలి వాయిల్పాడు పెద్ద తిప్ప సముద్రం కలకడలో తక్కువ వర్షపాతం నమోదైంది. మిగిలిన 21 మండలాల్లో సాధారణ వర్షపాతమే నమోదైంది. రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో అధిక వర్షాలతో సుమారు 100ఎకరాలకు పైగా వరిపంట. వేల ఎకరాలలోని పండ్లతోటల్లో నీరు చేరాయి. కందిగుంట జగనన్న దళిత కాలనీని వర్షపు నీరు చుట్టుముట్టింది. ఈ రాత్రికి వర్షం ఎక్కువైతే ఆ కాలనీలోని ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావడం కూడా కష్టంగానే ఉంటుంది. రాజంపేట లోని చక్రాల మడుగు ఇప్పటివరకు సాదారణంగానే ప్రవహిస్తుంది. వర్షం అధికమైతే దాని పక్కనున్న ఇళ్లు కూడా నీట మునగకు గురయ్యే ప్రమాదాలు ఉన్నాయి. కోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట మండలాల్లో అనేక గ్రామాల్లో వీధులన్నీ జలమయమై వాగులు వంకలను తలపిస్తున్నాయి. కొన్ని గ్రామాలలో ఇళ్లలోనికి నీరు చేయడంతో మండల, పంచాయితతీ స్థాయి అధికారులు వాటి పట్ల చర్యలు తీసుకొని ప్రత్యేక కాలువలు ఏర్పాటు చేసి నీటిని బయలకు పంపే ప్రయత్నాలు చేస్తున్నారు. మండల కకేంద్రమైన ఓబులవారిపల్లెలో ఇళ్లలోనికి పోలీస్ స్టేషన్‌లోనికి ప్రవహిస్తున్న నీటిని అధికారులు పక్కకు మళ్లించారు. నిత్యం ప్రజలు తిరుగాడే రైల్వే తూము నిండా వర్షపు ననీరు చేరడంతో అటూ ఇటూ ప్రజలు వెళ్లకుండా అక్కడ ప్రమాద సూచికలను కూడా ఏర్పాటు చేశారు. ఇంత భారీ వర్షం 3 రోజుల నుంచి కురిసినప్పటికీ ఎలాంటి గాలులు వీచకపోవడంతో విద్యుత్ అంతరాయానికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఏది ఏమైనప్పటికీసబ్ కలెక్టర్ వైఖోం నైదియూ దేవి డివిజన్‌లోని అన్నిమండలాల అధికారులను ఎల్లలేళలా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆదేశాలు జారీ చేశారు.

## ఉద్యోగం పోయిందన్న కారణంతో భర్త భార్య పోషణ అనే బాధ్యత నుంచి తప్పకోలేరు

(కర్ణాటక హైకోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, అక్టోబరు 16 ప్రభాతవార్త :**
భర్త తన ఉద్యోగం పోయిందనే కారణంతో తన నుండి వేరుపడిన భార్యకు మధ్యంతర పోషణ భృతి చెల్లింపు బాధ్యత నుంచి భర్త ఎట్టి పరిస్థితులలోను తప్పించుకోజాలడని కర్ణాటక హైకోర్టు తీర్పు చెప్పింది. (ననన అండ్ 000) డబ్ల్యుపి నెం.20801 ఆఫ్ 2022 (జిఎం-ఎఫ్‌సి) వ్యాజ్యములో ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు ఈ తీర్పును వెలువరించింది. ఈ వ్యాజ్యములో భార్యాభర్తల మధ్య కుటుంబ న్యాయస్థానం (ఫ్యామిలీ కోర్టు) లో వివాదం కొనసాగుతోంది. ఈ లోగ తన భర్త నుంచి తనకు మధ్యంతర పోషణ భృతిని ఇప్పించాలంటూ హిందూ వివాహ చట్టంలోని సెక్షన్-24 క్రింద ఆమె కోర్టును ఆశ్రయించగా భర్తకు గల ఆస్తులు, అప్పుల వివరాలను కూడా కోర్టుకు సమర్పించగా కోర్టు పరిశీలించి భార్యకు ప్రతి నెలా 10 వేల రూపాయలు చొప్పున మధ్యంతర పోషణ భృతి చెల్లించాల్సిందిగా భర్తను ఆదేశించింది. ఈ ఆదేశాన్ని సవాల్ చేస్తూ భర్త కర్ణాటక ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి తాను ఉద్యోగం కోల్పోయానని, అందు వల్ల పోషణ భృతి చెల్లించాలన్న ఆదేశాలను కొట్టివేయాలని న్యాయస్థానాన్ని కోరారు. పూర్వాపరాలను పరిశీలించిన కోర్టు (అంజూ గార్గ్ అండ్ అనదర్ ఎదిరి దీపక్ కుమార్ గార్గ్ (2022 ఎస్‌సిసి ఆన్‌లైన్ ఎస్‌సి 1314) వ్యాజ్యములో భారత అత్యున్నత న్యాయస్థానం ఇది వరకు ఇచ్చిన తీర్పును ఉటంకిస్తూ ఆరోగ్యవంతుడైన భర్త పని చేసి భార్యను పోషించాలని భావిస్తారని పేర్కొంటూ మధ్యంతర పోషణ భృతికి సంబంధించిన ఆదేశాలపై హైకోర్టు జోక్యం చేసుకోవడం గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధమవుతుందని హైకోర్టు పేర్కొంటూ ఉద్యోగం పోయిందన్న కారణంతో భార్య యొక్క పోషణ బాధ్యత నుంచి భర్త తప్పుకోలేరని తీర్పులో స్పష్టం చేసింది.

## సీతం పల్లెలో పల్లె పండుగ పనుల ప్రారంభం



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసమే పల్లె పండుగ వారోత్సవాలను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోందని సీతంపల్లె గ్రామ టిడిపి నాయకులు చంద్ర అన్నారు. బుధవారం మండలంలోని సీతం పల్లె గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామి పథకం కింద రూ.10లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీల అభివృద్ధి ఆటకెక్కిందని, వాటి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, గ్రామంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరును ముంచెత్తిన భారీ వర్షం



**రైల్వేకోడూరు,అక్టోబర్ 16,ప్రభాతవార్త:**
రైల్వేకోడూరు మండలంలో గత రెండు రోజులుగా వాతావరణం లో మార్పులు సందర్భంగా భారీ వర్షం కురిసింది.ఈ వర్షం రెండు రోజులు ఎడతెరిపి లేకుండా కురవడంతో జనజీవనం అస్తవ్యస్తంగా తయారయింది.ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలోని గుంజేనీరు,చిట్వేలి రోడ్డు,రాఘవరాజుపురం ప్రాంతాలలో ఉన్న వంకలు భారీగా పొంగి పొర్లాయి,అదే విధంగా పట్టణంలోని పలు వీధులు జలాశయాన్ని తలపించాయి.ముఖ్యంగా ప్రధాన రహదారి వీధుల్లో ఉన్న డ్రైనేజీ పూర్తిస్థాయిలో నిండిపోయి రహదారికి అడ్డంగా ప్రవహించడంతో పాదాచారులకు, వాహనదారులకు పలు ఇక్కట్లకు గురి అయ్యారు.అయితే వర్షం విపరీతంగా కురవడంతో కూలీలు ఇంటి వద్దనే ఉండడం పనులు లేక పలు రకాల ఇక్కట్లకు గురయ్యారు.

## మునక ప్రాంతాల వాసులు అప్రమత్తంగా ఉండండి

**ఎమ్మెల్యే అరవ శ్రీధర్,సబ్ కలెక్టర్ నిధియా దేవి**



**రైల్వేకోడూరు,అక్టోబర్ 16,ప్రభాతవార్త:**
రైల్వేకోడూరు మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సంబంధిత ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్,రాజంపేట సబ్ కలెక్టర్ నిధియాదేవి అన్నారు.బుధవారం రైల్వేకోడూరు మండలంలోని పలు మునక ప్రాంతాలను సందర్శించి అక్కడ బాధితులను పరామర్శించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని అవసరమైన వారికి దగ్గరగా ఉన్న పాఠశాలల్లో తల దాచుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు.ముఖ్యంగా వర్షాల సమయంలో ప్రజలు ఇండ్ల నుండి బయటకు రాకుండా ఇంటి వద్దనే ఉండాలని విద్యుత్ వైర్ల వద్ద అప్రమత్తంగా ఉండి వారి వారి ప్రాణ రక్షణ కల్పించుకోవాలని తెలియజేశారు. ముందుగానే జిల్లా ఉన్నత అధికారులు వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.ముఖ్యంగా ప్రతి ఒక్క అధికారి అప్రమత్తంగా ఉండి ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి,రెవెన్యూ అధికారులు వెంకటరామరాజు. నాగేంద్ర, ఈవో ప్రసాద్ సుధీర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి

**పులివెందుల రూరల్, అక్టోబరు 16, ప్రభాతవార్త :**
ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి(బీటెక్ రవి) అన్నారు. పులివెందుల లోని టీడీపీ కార్యాలయంలో బుధవారం అందుబాటులో ఉన్న బీటెక్ రవిని, వేంపల్లె టీడీపీ ఇన్‌ఛార్జి అజ్జుగుట్టు రఘునాథరెడ్డిలను వేంపల్లె ఎంపీడీవో కుళ్లాయమ్మ కలిసి శాలువాలతో సత్కరించారు. సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలను తిప్పుకోకుండా త్వరగా పరిష్కారం చూపాలని వారు ఎంపీడీవోకు తెలిపారు.



## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి - ఎమ్మెల్యే



చెరువుకట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**
తుఫాన్ ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. బుధవారం నియోజకవర్గంలోని పలు చెరువులను ఆయన పరిశీలించారు. ప్రధానంగా గతంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న కదిరమ్మ, వెంకటమ్మ, పుంగమ్మ చెరువులను అధికారులతో కలసి ఆయన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు చర్యలు పటిష్టతకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రాంతాల్లోని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంకా 48గంటలు వర్షాలు తీవ్రంగా ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించడంతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా వరికోత రైతులు వర్షాలు అనంతరం వరి పంటను కోత చేయాల్సిందిగా సూచించారు. వ్యవసాయ అధికారులు కూడా రైతులకు వర్షం పట్ల పంటలు దెబ్బతినకుండా పలు సూచనలు ఇవ్వాలన్నారు. పట్టణంలో మేదర్‌వీధి, బాహుదా, బుగ్గకాలువ ముంపు ప్రాంత ప్రజలు రాత్రుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం చీకలబైలు గ్రామంలో వికలాంగులు శ్రీనివాసులు కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుణశేఖర్ కుటుంబసభ్యులను పరామర్శించి వారి కుటుంబసభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. ఎమ్మెల్యే వెంట తహశీల్దార్ ఖాజాబీ, ఇరిగేషన్ ఏఈ రాయల్‌బాబు రాజేంద్రప్రసాద్, సర్పంచ్ ప్రభాకర్, మాజీ జడ్పిటిసి రంగప్ప, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తొండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పెద్దఓబన్న అన్నారు. పులివెందుల-ముద్దనూరు ప్రధాన రహదారిలోని ఇనగలూరు వద్ద ఉన్న రాజసేతు సాగర్ నీటి ఉద్ధృతిని ఆయన బుధవారం పరిశీలించారు. భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు ముఖ్యమైన పనులు ఉంటేనే బయటకు రావాలన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లవద్దని, పశువులు కూడా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. తొండూరు మండలంలోని లోతట్టు ప్రాంతాల వద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తహసీల్దారు బి.రామచంద్రుడు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టరు శివశంకర్ ఆదేశాల మేరకు పాడి రైతులు తమ పశువులను విద్యుత్ స్తంభాలు, టవర్ల కింద కట్టివేయకూడదన్నారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

### పల్లె పండగ కార్యక్రమం ద్వారా

# గ్రామాలకు నూతన శోభ

**- టీడీపీ యువ నాయకులు డా.మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి**

**రామాపురం, అక్టోబరు 16, ప్రభాతవార్త:**
పల్లె పండగ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరులు డా.లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకు పల్లె పండగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, ఎంపీడీవో జాషువా, ఈవోపీఆర్డీ పట్నాయక్, పీఆర్‌జేఈ జగదీష్, ఈసీ శివయ్య, టీఏలు నాగభూషణం, సర్పంచ్ మునీర్, మాజీ ఎంపీటీసీ రవికుమార్‌రెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, చెన్నూరు బాబు, అన్నయ్య కదిరప్ప నాయుడు, దిలీప్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అధికార యంత్రాంగం అప్రమత్తం

**కలికిరి, అక్టోబరు 16, ప్రభాతవార్త:**
మండలంలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో పంచాయతీలలోని గ్రామాల్లో ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు మండలంలో తహసీల్దారు మహేశ్వరీభాయ్, ఎంపీడీవో భానుమతిరావు, సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డిలు అప్రమత్తం అయ్యారు. పంచాయతీలలో తన సిబ్బందితో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. రైతులు గొర్రెల కాపరులు బయట తిరగరాదని చెట్ల కింద ఉండరాదని పిడుగులు పడే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్తు స్తంభాలు తాకరాదని, పురాతన భవనాల్లో ఉండకూడదని గ్రామాల్లో దండోరా వేయించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయడంతో ఇప్పటికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. గురువారం కూడా అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు వీఆర్వోలు, వీఆర్ఏలను గ్రామాల్లో ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. బుధవారం తహసీల్దారు మహేశ్వరీభాయ్, ఎంపీడీవో భానుమతిరావు, సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి పంచాయతీలలో పర్యటించి పలు సూచనలు, సలహాలు చేశారు.

## భారీ వర్షాలు కురుస్తున్నందున...

**ఓబులవారిపల్లె, అక్టోబరు 16, ప్రభాతవార్త:**
ఓబులవారిపల్లె మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చెరువులు, ప్రమాదకరమైన నీటి గుంతల వద్దకు వెళ్లకుండా ఉండేందుకు అధికారులు ప్రజలకు పలు సూచనలు సలహాలు ఇవ్వాలని తహసీల్దార్ శ్రీధర్ తెలిపారు. ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వోలు హరి, వెంకట కృష్ణయ్య, ధనమ్మ, శివప్రసాద్, మనోహర్‌లకు వివరించి ఆయా పంచాయతీ కార్యాలయాలలో ఉండే ప్రజలకు సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన తెలిపారు.

### ఆలయాల నిర్మాణంతో సనాతన ధర్మం పెంపొందుతుంది



**రామాపురం, అక్టోబరు 16, ప్రభాతవార్త:**
ఆలయాల నిర్మాణంతో సనాతన ధర్మం పెంపొందుతుందని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని నీలకంఠరావుపేటలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన పూజలలో భాగంగా బుధవారం మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆధ్యాత్మిక చింతనను అలవరుచుకొని భక్తిభావం పెంపొందించుకోవాలని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆలయ పున: నిర్మాణానికి రూ.33లక్షల సీజీఎఫ్ నిధులు మంజూరుకు మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేసిన కృషి అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి చేసిన కృషిని గ్రామస్థులు అభినందిస్తూ దుశ్శాలువాలతో సత్కరించారు. ఆయన వెంట రామసుబ్బారెడ్డి, ఆయూబ్‌ఖాన్, సిరాజ్ సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు పాటించు ఆరోగ్య నియమాలు

**పీలేరు, అక్టోబరు 16 ప్రభాతవార్త:**
కురుస్తున్న భారీ వర్షాలకు అంటువ్యాధుల బారిన పడకుండా ప్రజలు సరైన మెలుకువలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్‌రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం డాక్టర్ రమేష్‌రెడ్డి పీహెచ్‌సీ లోని సమస్యలు గురించి వివరిస్తూ భారీ వర్షాలకునీరు కలుషితమయ్యే అవకాశం ఉంది, కావున కాచి వడపోసి లేదా క్లోరినేషన్ చేసిన నీటినే తాగాలన్నారు. తాజా ఆహారమే భుజించాలి, మల విసర్జన తరువాత చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, నీటిని నిల్వలేకుండా చూడాలి, చెత్తాచెదారం నిర్దేశించిన ప్రాంతాల్లో శాస్త్రీయంగా నిర్మూలించాలన్నారు. జ్వరం,వాంతులు, కడుపునొప్పి, డయేరియా వంటి వ్యాధుల సమస్యలు ఉత్పన్నమైనచో నిర్లక్ష్యం చేయక దగ్గర్లో ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరగా డాక్టర్ సలహా సూచన చికిత్సలు ఉచితంగా పొందాలన్నారు.

## 28వ డివిజన్‌లో డ్రైనేజీ పూడికతీత పనులను పరిశీలించిన తెదేపా యువ నేత అబ్దుల్లా

**కడప కార్పొరేషన్, అక్టోబరు 16, ప్రభాతవార్త:**
బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో కడప నగరంలో గత 3 రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఆదేశాల మేరకు నగరంలోని 28వ డివిజన్ శారదా నిలయం స్కూలు, బుచ్చర్ స్ట్రీట్‌లో డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని కార్పొరేషన్ అధికారులతో తొలగించడం జరిగిందని తెదేపా యువనేత బి.అబ్దుల్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో తప్ప బయటికి రావద్దని సూచించారు. ఎమ్మెల్యే మాధవిరెడ్డి పర్యవేక్షణలో కడపలో తుపాను సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఖాదర్‌బాషా, దానం, కడప మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.



## చెట్లు ముల్లకంపలు తొలగింపు



**చిన్నమండెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు వారి చొరవతో చిన్నమండెం మండల ఎంపిడిఓ దివ్య, మల్లూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ దేవపట్ల నజీర్ బాష ఆధ్వర్యంలో చాకిబండ రోడ్డు - మల్లూరు కస్పాకు అనుసంధానంగా నదిపై ఉన్న బ్రిడ్జి దగ్గర నదిలో అడ్డంగా ఉన్నా పెద్ద బండరాళ్లు, ముల్లకంపలు, చెట్లను బిజెపి సాయంతో తొలగించడం జరిగింది. భారీ వర్షాల కారణంగా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ పనులను చేపట్టడం జరిగిందని ఎంపిడిఓ, సర్పంచ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ హర్షవర్ధన్‌రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ గౌస్‌పీర్, ఇంజనీరింగ్, అసిస్టెంట్ రాజ్‌కుమార్, శివకుమార్ నాయక్, వెల్ఫేర్ అసిస్టెంట్ రామ్మోహన్, మల్లూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-తహసీల్దార్



**చాపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
మండలంలోని అన్నవరం, సీతారామపురం గ్రామాల మధ్య ప్రవహిస్తున్న కుందుతో పాటు చియ్యపాడు, గుంత చియ్యపాడు మధ్య గోడేరు వంకను తహసీల్దార్ రమాకుమారి బుధవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా గత రెండు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పైతట్టు ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు కుందు నది నీటి ఉధృతి పెరిగింది. ముందస్తు చర్యలలో భాగంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా, ఆయా గ్రామాల వద్ద కుందూ పరివాహ ప్రదేశాల వద్ద గ్రామస్థాయి అధికారులను, గ్రామ రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేశారు.

## తుఫాన్ ప్రభావం వల్ల పంటలు దెబ్బతినకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలి



**ముద్దనూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
మండలంలోని యామవరం గ్రామంలో రైతులు సాగు చేసినటువంటి కొర్ర పంటను బుధవారం నాడు పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు అందించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకటకృష్ణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ మూడు రోజులు తుఫాను ప్రభావం వల్ల సాగు చేసిన పంటలు దెబ్బ తినకుండా తగు ముందస్తు చర్యలు, యాజమాన్య పద్ధతులు రైతులకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తుఫాను వల్ల పడిన వర్షం నీరు పొలంలో అధికంగా నిలబడేసి పంటలు దెబ్బతినే అవకాశం ఉందని కాబట్టి రైతులు మురుగునీరు బయటకు పోయే విధంగా మురుగు కాలువలు ఏర్పాటుచేసుకునేసి తద్వార నీరు బయటకు పంపించి పంటలు దెబ్బ తినకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాస్త్ర వేత్తలు మరియు అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. అలాగే రైతులు తప్పనిసరిగా ప్రత్తి పంటలో తేమశాతం ఎక్కువ అయినప్పుడు పోషకాలు గ్రహించే పరిస్థితి ఉండదు కనుక యూరియా 20గ్రాములు లేదా 19:19:19 అనే ఎరువును 10గ్రాములు లేదా 13:0:45 అనే ఎరువును 20గ్రాములు లేదా మెగ్నీషియం సల్ఫేట్‌ను 10గ్రాములును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకుంటే మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యమ్.పి.ఈ ఓ.బి గంగయ్య, సచివాలయ సిబ్బంది రమేష్ రెడ్డి, సాగర్ మరియుయ రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి భక్తులకు ఆర్టీసి బస్సు సౌకర్యాలు

**మదనపల్లె, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**
శబరిమలైకు వెళ్ళే అయ్యప్పస్వామి భక్తులకు ఆర్టీసి వన్‌డిపో నుంచి సరసమైన ధరలతో కొత్త బస్సుసర్వీసు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఎం. వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అనుభవం, నైపుణ్యం కలిగిన ఇద్దరు డ్రైవర్లతో అయ్యప్పస్వామి భక్తులకు ఆర్టీసి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. శబరిమలైకు వెళ్ళే భక్తుల బస్సుమార్గానికి కర్నాటక, తమిళనాడు, కేరళలో ఏ విధమైన ఆర్టీఓ పనులు, రోజువారి అద్దె ఖరీద్‌కు ఇతర స్పెషల్ బస్సులకు పన్నులు ఉండవన్నారు. 18న గురువారం ఒకటి, రెండవ డిపో వారు 12గంటలకు డయిల్ యువర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 9959225676నెంబర్‌ను సంప్రదించాలన్నారు.